


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

మంగళవారం 05 ఆగస్టు 2025 పేజీలు 05


### ప్రజావాణి దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి

## త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించే విధంగా సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్‌రావు,హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు ప్రజలు మున్సిపాలిటీ లోని 2వ వార్డులో గల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి సమీకృత కూరగాయల మార్కెట్లో లక్కీ డ్రా పద్ధతి ద్వారా ఎంపికైన దుకాణ లబ్ధిదారులు తమ దరఖాస్తులో లక్కీ డ్రా ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు అలాట్మెంట్ లెటర్ ఇచ్చి షాపు లీజు అగ్రిమెంట్ చేయాలని కోరారు.

మిగితా..2లో

## జిల్లా ఎస్పీకి నేరుగా ఫిర్యాదు చేసిన బాధితులు

**- 38 దరఖాస్తుల స్వీకరణ - దూర ప్రాంతాల వారు వాట్సాప్ ద్వారా సమాచారం తెలియజేయవచ్చు - ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ఫిర్యాదుదారుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదును సమస్యలను



వీలైనంతవరకు పరిష్కరిస్తూ ప్రజల కు జిల్లా పోలీసుల పట్ల ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందించే విధంగా విధులను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధ్యక్షతన ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయానికి నేరుగా జిల్లా ఎస్పీని కలవడానికి జిల్లా నలుమూలల నుండి 38 మంది (మిగితా..2లో )

### ప్రజావాణి దరఖాస్తులను

## త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కౌటాల మండలం గుడ్ల బోరి గ్రామానికి చెందిన బడికే సదాశివ్ తనకు 65 సంవత్సరాల వయసు ఉన్నందున వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం తక్కల్లపల్లి గ్రామానికి చెందిన నంది రజిత తాము పులికుంట గ్రామ శివారులో గల తమ భూమిలో సాగు చేసిన పత్తి పంటను వేరే వ్యక్తి ధ్వంసం చేసినందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ( మిగితా...2 లో )

### బంగారు పతకం అందుకున్న

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు ఘన సన్మానం

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

హైదరబాద్ రాజ్‌భవన్ లో ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ నార్నూర్ బ్లాక్ రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ లో గవర్నర్ చేతుల మీదుగా స్వర్ణ పతకాన్ని అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని, జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించారు.ఈ




కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీమతి శ్యామలాదేవి , జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకోవడం మన జిల్లా కు గర్వకారణం. ఇది ఒక వ్యక్తిగత విజయంగా కాకుండా, అందరి సమిష్టి కృషి ఫలితంగా సాధించగలిగిన గొప్ప విజయంగా భావిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో అందరూ సమన్వయం తో కలిసి పనిచేస్తూ, జిల్లాను అభివృద్ధి మార్గంలో ముందుకు నడిపిద్దామని అన్నారు ,ఈ సందర్భంగా అధికారులు , సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

### ప్రజావాణి దరఖాస్తులను

## త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

మిగితా. 2లో

## సంపూర్ణత అభియాన్‌లో పురస్కారం పొందిన జిల్లా కలెక్టర్‌కు అభినందనలు

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



ఆదివాసి,గిరిజనుల సంక్షేమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించి కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాను అత్యున్నత స్థానంలో నిలిపినందున జిల్లా కలెక్టర్ వెంకటేష్, దోత్రే ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ నెల 2వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో గల రాజ్ భవన్ లో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించినందున గవర్నర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ పురస్కారం తీసుకున్న సందర్భంగా కలెక్టరేట్ లోని అన్ని విభాగాల పర్యవేక్షకులు, సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్, అన్ని విభాగాల పర్యవేక్షకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలను ఆగస్టు 7 వరకు నిర్వహించాలి

### – జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**



కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లిపాల వారోత్సవాలు పోషకాహార దినోత్సవం పోస్టర్లను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి సంబంధిత అధికారులతో కలది ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు నెలలో తల్లి పాల వారోత్సవాలు,పోషకాహార దినోత్సవం జరుపుకుంటారని, తల్లి పాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7 వరకు జరుపుకుంటారని ప్రపంచ తల్లిపాల వారంగా కూడా పిలుస్తారన్నారు.ఈ వారం తల్లి పాల ప్రాముఖ్యత, పిల్లల పెరుగుదలకు తల్లి పాలు ఎంత ముఖ్యమో అవగాహన కల్పించడం జరుగుతుందని,తల్లి పాల వారోత్సవాలు (వరల్డ్ బ్రేస్టఫీడింగ్ వీక్):ప్రపంచవ్యాప్తంగా తల్లిపాలను ప్రోత్సహించడానికి ,శిశువుల ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవం జరుపుకుంటారు. ( మిగితా..2 లో )

సూర్య www.suryaa.com

మంగళవారం 05 ఆగస్టు 2025

## ప్రజావాణి దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించాలి- జిల్లా కలెక్టర్ కుమార దీపక్

**మొదటి పేజీ తరువాయి...**



విద్యార్థి జన సమితి ప్రతినిధి బచ్చలి ప్రవీణ్కుమార్ తన దరఖాస్తులో మందమర్రి మండలం పొన్నారం గ్రామంలోని వసతి గృహాన్ని అందుబాటులోకి తెచ్చి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. హాజీపూర్ మండలం గుడిపేట, ఆర్ ఆర్ కాలనీవాసులు ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముంపుకు గురైన వారికి పునరావాసంలో భాగంగా గ్రామ అభివృద్ధి కొరకు కేటాయించిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమిస్తున్నారని, ప్రజా ప్రయోజనార్థం కేటాయించబడిన భూమిని కాపాడాలని కోరారు. జైపూర్ మండల కేంద్రానికి చెందిన సహెరాబాను తనకు ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం సబ్బెపెల్లి గ్రామానికి చెందిన గెడ మారు, తన కుటుంబ సభ్యులు గ్రామ శివారులో గల తమ భూమిలో తాతల నుండి సాగు చేసుకుంటున్నామని, ఇప్పుడు కొందరు తమను భూమిలోకి రానివ్వకుండా అడ్డుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఈ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు పట్టణంలోని కుమ్మరిబొగుడ ప్రాంతానికి చెందిన సర్వర్ ఉన్నిసాబేగం తనకు రావలసిన వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం సికినం గ్రామానికి చెందిన గాదె పోశకు తనకు గల భూమి పట్టా పాస్ పుస్తకంలో తక్కువ విస్తీర్ణం నమోదు అయిందని, మిగిలిన భూమి వేరే వారి పేరిట నమోదు. అయిందని, ఈ పొరపాటున సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం షెట్పల్లి గ్రామానికి చెందిన చింతల అర్జయ్య గ్రామ శివారులో తనకు గల భూమిలో కొందరు దౌర్జన్యంగా చొరబడి భూమిని దున్నారని, ఈ విషయమై తనకు న్యాయం నేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండల కేంద్రానికి చెందిన కొరివి కత్తెరసాల తాను మరో ఇద్దరితో కలిసి భూమి కొనుగోలు చేశానని, వారిలో ఒకరు చనిపోవడంతో మొత్తం భూమిని తమకు తెలియకుండా విక్రయించారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలను ఆగస్టు 7 వరకు నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మొదటి పేజీ తరువాయి...**

తల్లి పాల యొక్క ప్రాముఖ్యత, శిశువులకు తల్లి పాలు అందించడం వల్ల కలిగే ప్రయోజనాలు, తల్లి పాల యొక్క పోషక విలువలను గురించి అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు ఈ వారంలో, తల్లి పాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన పెంచడానికి, తల్లిపాల గురించి తప్పుడు సమాచారాన్ని తొలగించడానికి, తల్లులకు మద్దతు ఇవ్వడానికి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు పోషకాహార దినోత్సవం:ఆగస్టు నెలలో పోషకాహార దినోత్సవం కూడా జరుపుకుంటారు.ఇది సాధారణంగా పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను , పిల్లల పెరుగుదలకు అవసరమైన పోషకాహారం గురించి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, తల్లి పాలే శిశువులకు మొదటి ఆరు నెలల వరకు ఉత్తమమైన ఆహారం. తల్లి పాలల్లో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయి.తల్లి పాల వల్ల శిశువులకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది, అంటువ్యాధుల నుండి రక్షణ లభిస్తుంది. తల్లులు కూడా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తల్లి పాలు ఎంతో అవసరం. ప్రభుత్వాలు , ఆరోగ్య సంస్థలు తల్లి పాల ప్రాముఖ్యతను తెలియజేయడానికి, తల్లి పాల సంస్కృతిని ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ నెలలో చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయాలనీ, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో బేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. కాలానుగుణ వ్యాధులు నియంత్రించేందుకు పకడ్బందీ ప్రణాళికలను అమలు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటికే మూడుసార్లు జ్వర సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు.పెంబి మండలానికి జాతీయస్థాయిలోనే ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో కాంస్య పతకం రావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. అధికారుల సమిష్టి కృషితో ఈ విజయం సాధ్యమైందని అన్నారు. పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ జాతీయస్థాయిలో మంచి స్థానంలో నిలవడం లో ఫ్రంట్ లైన్ వర్కర్స్ కృషి గర్వించదగ్గదని అన్నారు. గవర్నర్ చేతుల మీదుగా కాంస్య పతకాన్ని స్వీకరించినందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లను జిల్లా అధికారుల సంఘం తరపున సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలు పెద్ద ఎత్తున అవయవదానానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాకు చెందిన వైద్య, ఆరోగ్యశాఖ రిటైర్డ్ ఉద్యోగి జొన్న వినోద్ కుమార్ దంపతులు మరణానంతరం వారి దేహాలను నిర్మల్ వైద్య కళాశాలకు విద్యార్థుల శిక్షణ కొరకు దానం చేయనున్నట్లు తెలిపారు. తన దేహాన్ని మరణానంతరం దానం చేయడం ఎంతో గొప్ప విషయం అని తెలిపారు. దీని ద్వారా వైద్య కళాశాల విద్యార్థులకు శిక్షణ, శాస్త్రీయ పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో అవయవ దానానికి ముందుకు రావాలని అన్నారు. అవయవదానంతో ఎంతోమంది జీవితాలలో మరణానంతరం కూడా వెలుగును నింపవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా దేహాన్ని దానం చేయడానికి ముందుకు వచ్చిన వినోద్ కుమార్ దంపతులను కలెక్టర్ అభినందించారు. ఇంతకుముందే వారి కుటుంబం నుంచి శరీరాలను పలు వైద్య కళాశాలలకు దానం చేసినందుకు వారిని ప్రశంసించారు. ఆయనను అదనపు కలెక్టర్ల తో కలిసి పింఛనర్ల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ సన్మానించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీకి నేరుగా ఫిర్యాదు చేసిన బాధితులు

### - 38 దరఖాస్తుల స్వీకరణ - దూర ప్రాంతాల వారు వాట్సాప్ ద్వారా సమాచారం తెలియజేయవచ్చు - ఎస్పీ అఖిల్ మహాజన్

**మొదటి పేజీ తరువాయి...**

ఫిర్యాదుదారులు విచ్చేసి తమ సమస్యలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించి ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వారి సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరించి పోలీసు సిబ్బందిని కేటాయించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించలేని వారు జిల్లాలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై లేదా తమకు తెలిసిన సమాచారం పై ఫిర్యాదులపై నేరుగా వాట్సాప్ ద్వారా 8712659973 నెంబర్ కు సంప్రదించాలని ఇది జిల్లా ఎస్పీచే నిర్వహించబడుతుంది. ప్రజా ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, కేసుల పురోగతి, భూ సమస్యలు, భూ ఆక్రమణలు, దౌర్జన్యాలు, బెదిరింపులతో కూడిన సమస్యలకు సంబంధించిన బాధితులు సమస్యలను జిల్లా ఎస్పీ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

ఆసిఫాబాద్ మండలం జనకాపూర్ కు చెందిన పోరండ్ల రాజేశ్వర్ తన పేరిట పట్టా గల భూమి అడ ప్రాజెక్టు నిర్మాణంలో పోయినందున నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణం లోని బజార్ వాడికి చెందిన తిందాం భాగ్యలక్ష్మి నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన సుగుణ తాము చిన్న ఇంట్లో నివసిస్తున్నందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం కమాన గ్రామానికి చెందిన వసాకే రాధాబాయి కమన నుండి కణార్గాం గ్రామానికి వెళ్లే దారిని గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌సెల్‌లో వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని,వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలల అదనపు గదులు, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్ టైగర్ జోన్‌లో విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని రాస్తారోకో

**జన్నారం, ఆగస్ట్ 04, సూర్య మేజర్ న్యూస్ :** కవ్వాల్ టైగర్ జోన్‌లో అధికారులు విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జన్నారం



అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రీరాముల భూమాచారి, అజ్మీర బద్రీ నాయక్ లు చేపట్టిన రిలే దీక్షకు మద్దతుగా సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో రహదారిపై రాస్తారోకో చేశారు. అనంతరం వంటావార్పు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత 20 రోజులుగా రిలే దీక్ష చేపట్టినప్పటికీ ప్రజా ప్రతినిధులు గాని, అటవీ అధికారులు గానీ స్పందించకపోవడం ఇంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అటవీ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాస్తారోకో చేయడంతో ఇరువైపుల వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు జోక్యం చేసుకొని వారికి నచ్చజెప్పి రాస్తారోకోను విరమింప చేశారు. అక్కడినుంచి నేరుగా ర్యాలీగా ఎఫ్డిఓ కార్యాలయం వరకు వెళ్లి ఎఫ్ డి ఓ రామ్మోహన్ కు వినతిపత్రం అందజేశారు. సమస్యను త్వరగా పరిష్కరించేటట్లు చూడాలని నాయకులు కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎఫ్డిఓ రామ్మోహన్ తెలిపారు. ఈ రాస్తారోకో లో మున్నూరు కాపు సంఘం మండలాధ్యక్షులు కాసెట్టి లక్ష్మణ్, టిఆర్ఎస్ బిజెపి నాయకులు సుల్వ జనార్దన్, సిటిమల భరత్ కుమార్, మున్వర్ అలీ ఖాన్,ఫజల్ ఖాన్,కమ్మల విజయ్ ధర్మ, సుతారి వినయ్ కుమార్, కూడల శ్రీధర్ రావు, అప్పల జలపతి, గోలి చందు గుప్తా, రాగుల సూర్యం, లక్ష్మీనారాయణ,బెడద గోపాల్,దేవరశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.



## బొంబాయిగూడ అంగన్వాడీలో తల్లీ పాల వారోత్సవాలు

**పెంచికల్పేట్,సూర్య మేజర్ న్యూస్ :** పెంచికల్పేట్ మండలంలో సోమవారం



బొంబాయిగూడ అంగన్వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సామాజిక వేడుక అన్న ప్రాసన కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతు తల్లి పాల ప్రాముఖ్యత గురించి 6నెలలు కేవల తల్లిపాలు మాత్రమే పట్టాలి అని 7 వ నెల నుండి అనుబంధ పోషకహారం తినిపించాలని,పోషక విలువలు ఉన్న పౌష్టికహారం గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రనికి బెజ్జూరు సూపెర్వైసర్ కరుణ అంగన్వాడీ టీచర్స్ రాజమణి, పద్మ, లీలా కుమారి, సరోజ, అబ్దుల్ ఉన్నిసా పాల్గొన్నారు.

## కేంద్ర పథకాల ఇంటింటి ప్రచారంలో బీజేపీ నాయకులు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

బిజెపి మహా సంపర్క్ అభియాన్ రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర శాఖ మరియు జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ సూచన మేరకు ఖానాపూర్ మున్సిపల్ 11 వ వార్డు (233 బూత్) ఫరిదిలో రెండవ రోజు ఇంటి ఇంటికి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు వెల్లి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సేవలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గొప్పతనాన్ని వార్డ్ ప్రజలకి వివరించామన్నారు. తదనంతరం స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది అని, ఈ కార్యక్రమం వలన ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని నాయకులు తెలిపారు. కాంగ్రేస్ రాష్ట్ర ప్రభుత్వ 6 గ్యారంటీల మోసపూరిత హామీలను ప్రజలకు వివరించామన్నారు.ఇట్టి కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ఎనగందుల కుమార్, బిజెపి సీనియర్ నాయకులు పోల్సాని అనిల్ రావు, పట్టణ



ఉపాధ్యక్షులు దానిపెల్లి సుధాకర్ , ఎనగందుల నారాయణ, బిర్కుల రాజేంధర్, వడ్లకొండ భూమన్న, సంపత్ రావు తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 05 ఆగష్టు 2025

## రోడ్డుపై ఫ్లెక్సీలు... వాహనదారులకు ఇబ్బందులు

**ఖానాపూర్ ఆగస్టు 4 సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఆదివారం రోజు చేపట్టిన జనహిత పాదయాత్ర కొరకు పెట్టిన



ఫ్లెక్సీలలో కొన్ని రోడ్డుపై ఉండడంతో వాహన దారులకు ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు.మున్సిపాలిటీ వారు తక్షణమే స్పందించి ఎన్టీఆర్ చౌక్ లో రోడ్డుపై ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

### పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యే పై అనరత వేటు వేయాలని

### అసెంబ్లీ గాంధీ విగ్రహం ముందు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలతో

## ధర్నా చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడి గొండ ఆగస్టు 4 సూర్య మేజర్ న్యూస్**

బి ఆర్ ఎస్ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యే పై వెంటనే అనరత వేటు వేయాలని బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వం పిలుపుమేరకు అసెంబ్లీ స్పీకర్ ను కలిసేందుకు వెళ్లారు. అసెంబ్లీలో స్పీకర్ అందుబాటు లేకపోవడంతో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రతినిధి బృందం కలిసి గాంధీ విగ్రహం ముందు ధర్నా చేశారు. గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే



అనిల్ జాదవ్ మాట్లాడుతూ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేపై కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో పదిమంది ఎమ్మెల్యేలపై అనారత వేటు వేయాలని కోరారు. ఈ ధర్నాలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## మిమ్స్ విద్యాసంస్థలపై కలెక్టర్కు ఫిర్యాదు

### -అనుమతులు లేని భవనాన్ని సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి-ఎ ఐ ఎస్ బి-పి డి ఎస్ యూ

**మంచిర్యాల టౌన్,ఆగష్టు 4,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల మిమ్స్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఎ ఐ ఎస్ బి జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్ని



గౌడ్ ఆరోపించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజా వాణి లో కలెక్టర్ దీపక్ కుమార్ కి ఫిర్యాదు చేశారు.మిమ్స్ విద్యా సంస్థల నిర్లక్ష్యం కారణంగా ఇటీవల ఓ విద్యార్థిని అనుమతుల లేకుండా కొనసాగుతున్న భవనం మూడో అంతస్తు నుండి కింద పడి మృతి చెందిందని అన్నారు. ఫైర్ సేఫ్టీ,మున్సిపాలిటి నుండి అనుమతులు లేకుండానే తరగతులు నిర్వహించడంతోటే ఘటన జరిగిందన్నారు.ప్రభుత్వాన్ని, ఇంటర్మీడియట్ బోర్డును తప్పుదోవ పట్టించి తరగతులు నిర్వహించిన మిమ్స్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తూనే ప్రమాదానికి కారణమైన భవనాన్ని సీజ్ చేయాలని కోరారు.ఎటువంటి వసతులు కానీ అనుమతులు కానీ లేకుండా హాస్టల్ పేరుతో తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.ఇదే అంశంపై జిల్లా ఇంటర్ అధికారి ఇంటర్మీడియట్ బోర్డు కి కూడా ఫిర్యాదు చేశారని,అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు సికిందర్, ఎ ఐ ఎస్ బి నాయకులు సుమంత్ పాల్గొన్నారు.

## మహిళల పర్సులు చోరీ

**ఖానాపూర్ ఆగస్టు 4 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం సోమార్పేట్ గ్రామానికి చెందిన కొడారీ మంజుల, ఎడ్ల వనిత లు ఖానాపూర్ బస్టాండ్ లో సోమార్పేట్ వెళ్లే బస్సు ఎక్కుతున్న సమయంలో దొంగలు చాకచక్యంగా వారి కవర్ల లో ఉన్న పర్సులను దొంగిలించి, పారిపోయినారు. మంజుల పర్సులో 11,300 రూపాయలు, ఏటీఎం, పాన్ కార్డ్, వనిత పర్సులో 500 రూపాయలు, ఆధార్ కార్డ్




ఉన్నాయని బాధితులు తెలిపినారు. బస్సు ఎక్కేటప్పుడు రద్దీ ఎక్కువగా ఉండటమే ఈ దొంగతనానికి కారణమని తెలుస్తుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన బస్టాండ్ కు వచ్చి, బస్సును ఆపి, ప్రయాణికులు అందర్నీ తనిఖీ చేసినప్పటికీ పర్సులు దొరకలేదు.

## నిధుల దుర్వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

### - టీసీఏ నిర్మల్ జిల్లా కోచ్ రామ రాజు

**నిర్మల్ ఆగష్టు 4, సూర్య మేజర్ న్యూస్**

బీసీసీఐ నుంచి క్రికెట్ అభివృద్ధి కోసం విడుదలయ్యే నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నిర్మల్ జిల్లా కోచ్ రామరాజు డిమాండ్ చేసారు. సోమవారం నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ లోని వివిధ జిల్లాల కార్యదర్శులు సీఐడీకి ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా హెచ్ సీఏ జిల్లాల పేరుతో ఖాతాల్లో నమోదు చేసిన సుమారు రూ.12 కోట్ల నిధుల దుర్వినియోగానికి సంబంధించి పలు కీలక ఆధారాలను వారు సీఐడీ అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాల హెచ్ సీఏ ఆఫీస్ బేరర్లు, జిల్లా కార్యదర్శులు చేకూరి వెంకట్ ఖమ్మం, చాగంటి శ్రీనివాస్ వరంగల్, కోదాటి ప్రదీప్ ఆదిలాబాద్, ఎం. రాజశేఖర్ మహబూబ్ నగర్, ఏ. రాజేందర్ రెడ్డి మెదక్, వెంకట్ రెడ్డి నిజామాబాదు, ఆగం రావు కరీంనగర్, సయ్యద్ అమీనుద్దీన్ నల్గొండలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విచారణ చేయాలని, తద్వారా తెలంగాణలో క్రికెట్ అభివృద్ధికి అవరోధం కలిగించే వారిపై తగిన



చర్యలు తీసుకోవాలని జిల్లా కోచ్ రామరాజు విజ్ఞప్తి చేసారు.

### కొత్తపల్లి జయశంకర్ జయంతిని సింగరేణి క్యాలరీస్‌లో

## అధికారికంగా నిర్వహించాలి

### -బి సి, ఓ బి సి - జిఎం కు మెమోరండం

**శ్రీరాంపూర్, ఆగష్టు 04, సూర్య మేజర్ న్యూస్**

కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా సింగరేణి కాలరీస్‌లో జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని, అలాగే శ్రీరాంపూర్ ఏరియాలోని




అన్ని మైన్స్, విభాగాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించాలనే డిమాండ్ తో శ్రీరాంపూర్ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరఫున శ్రీరాంపూర్ జీఎం కి మెమోరాండం సమర్పించబడింది. ఈ కార్యక్రమంలో బీసీ లైసెన్ ఆఫీసర్ శ్రీరాంపూర్ ఏరియా సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ముస్కే సమ్మయ్య, పేరం రమేష్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శులు బారుపాటి మారుతి, బద్రి బుచ్చయ్య, సహాయ కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జాయింట్ సెక్రటరీ కొట్టే శ్రీకాంత్, ట్రెజరర్ మల్లేష్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా, సిహెచ్పి సెక్రటరీ రాజ్‌కుమార్, ఓసి ఫిట్ సెక్రటరీ మదన్, ఆర్కే7 కన్వీనర్ పవన్, వర్క్‌షాప్ కన్వీనర్ వినోద్, కందుల శంకరయ్య, ఓలపు నరసింహ, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ విఫలమైంది

### -బి జనక్ ప్రసాద్

**నస్పూర్, ఆగష్టు 4, సూర్య మేజర్ న్యూస్:**

గుర్తింపు సంఘంగా ఎఐటియుసి విఫలమైంది అని, రాజకీయ జోక్యం వాళ్లే చేపిస్తూ, ఐ ఎన్ టి యు సి ని విమర్శించడం సిగ్గు చేటు అని, ఐ ఎన్ టి




యు సి సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ అన్నారు. నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్లో సోమవారం శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు, అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, జూలై 31న వచ్చిన మెడికల్ బోర్డు ఫలితాలు చాలా అన్యాయం అని, మైనింగ్ స్టాఫ్ అండర్ గ్రౌండ్ లో అన్ఫిట్ అయితే సర్ఫేస్లో, సూటబుల్ జాబ్ ఇవ్వడానికి, అగ్రిమెంట్ అయిందంటూ ఏఐటీయూసీ సంబరాలు చేసుకుందని అన్నారు. ఇంతవరకు సేఫ్టీ ట్రైపాడ్ మీటింగ్ ఎందుకు పెట్టలేదు అని, 40 వేల మంది కార్మికుల రక్షణపై బాధ్యత లేదని అన్నారు. ఐ ఎన్ టి యు సి ఈ సంవత్సరం 35% లాభాల వాటా ఇప్పిస్తుందని, ఏది ఏమైనా సొంతింటి కలను నిజం చేసి చూపించాలని అన్నారు. పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ కూడా తప్పక మాఫీ చేపిస్తాం అని అన్నారు. ఈ నెల 7న అన్ని గనులు డిపార్ట్మెంట్ ల పై, 14న సింగరేణి పరిరక్షణకై, సింగరేణి వ్యాప్త ఆందోళనలకు కార్మికులు సిద్ధంకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శులు ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ , డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గరిగ స్వామి, ఐఎన్టీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వరి సాగులో గట్ల నిర్వహణ చాలా ముఖ్యం

### - వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి

**మందమర్రి, ఆగష్టు 4, సూర్య మేజర్ న్యూస్**

వరి సాగులో గట్ల నిర్వహణ చాలా ముఖ్యమని, సరైన సమయంలో సరైన పద్ధతిలో గట్లను కత్తిరించడం ద్వారా కీటకాలకు ఆశ్రయమిచ్చే కలుపు ముక్కల పెరుగుదలను నియంత్రించవచ్చని, పొలంలో నాట్లు వేసే సమయంలో తగిన



యాజమాన్య పద్ధతులు పాటిస్తే సిరుల పంటలు పండించవచ్చని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తెలిపారు. మందమర్రి మండలంలోని ఆదిల్ పేట గ్రామంలోని వ్యవసాయ పొలాలను సోమవారం పరిశీలించిన ఆయన రైతులకు ఇరువైపులా గట్ల కత్తిరింపుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్లలో కలుపు మొక్కలు ఇతర కీటకాలు తెగుళ్లు దాగి ఉంటాయని వాటిని ఆదిలోనే కత్తిరించడం ద్వారా కలుపు మొక్కల పెరుగుదలను తెగుళ్ల నివారణను నివారించవచ్చని, పొలంలో నీరు సులభంగా ప్రవహించి పంట ఎదుగుదలకు సహాయపడుతుందని అన్నారు. పొలం గట్లు సైజులలో పెద్దగా ఉండడం ద్వారా ఎలుకలు ఆవాసం ఏర్పరచుకొని పంటకు నష్టం కలిగిస్థాయన్నారు. గట్లను కత్తిరించే సమయంలో బురద మట్టిని గట్టు పైనే వేయడం ద్వారా పొలం గట్లపై పెరిగే వివిధ రకాల కలుపు మొక్కల ఎదుగుదలను అడ్డుకొని తద్వారా చీడపీడల బెడదను పొలంలో తగ్గించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా వరిలో గడ్డి చిలక కీటకము తనకున్న తొండం వంటి నిర్మాణాన్ని పొలం గట్టులోకి చొప్పించి గుడ్లు పెడుతుందని, గుడ్లు కీటకాలుగా మారి వరిపై ఆశించి పంట నష్టాన్ని కలుగజేస్తాయన్నారు. వరి విత్తనాలు నాటిన తర్వాత పంట కోతకు ముందు గట్లను కత్తిరించడం ద్వారా మెరుగైన దిగుబడిని పెంచవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కొట్రంగి శ్రీనివాస్, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

### ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద

## బీసీ రిజర్వేషన్ ధర్నాకు కాంగ్రెస్ శ్రేణులు

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 04, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఆగస్టు 6, న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరుగనున్న 42% బీసీ రిజర్వేషన్ సాధన ధర్నాలో పాల్గొనడానికి కాంగ్రెస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 30 మంది బీసీ నాయకులతో ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఆమోదించిన 42% బీసీ రిజర్వేషన్ బిల్లును తక్షణమే రాష్ట్రపతికి పంపించి ఆమోదింపజేయాలని అన్నారు. బీసీ జనాభా దేశవ్యాప్తంగా 52%కి పైగా ఉన్నా, వారికి తగిన ప్రాతినిధ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు అన్యాయంగా తగ్గించబడిన రిజర్వేషన్లను తిరిగి పునరుద్ధరించేందుకు దేశవ్యాప్తంగా బీసీ గణన అవసరమని సూచించారు. బీసీ జనాభా మేరకు ఆర్థిక, రాజకీయ, విద్యా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. దేశ వ్యాప్తంగా బీసీలకు ఆత్మగౌరవం కల్పించే సమిష్టి ఉద్యమంగా మద్దతు ఇవ్వటం ధర్నా ముఖ్య ఉద్దేశ్యం అని తెల్పారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మునిసిపాలిటీ ప్రెసిడెంట్ పల్లె రాజు, చెన్నూరు మండలాధ్యక్షుడు బాప గౌడ్, జిల్లా సెక్రటరీ మొట్టె సుధాకర్, శివారం మాజీ సర్పంచ్ అవిడపు గణేశ్, వేలాల మాజీ ఉప సర్పంచ్ దేగ నగేష్, అస్నాద్ మాజీ సర్పంచ్ రాజన్న, యువజన నాయకులు కునారపు శివ, వెంకట్ , కిరణ్ గౌడ్ తదితరులు ఢిల్లీ వెళ్లిన వారిలో ఉన్నారు.



# ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ అసుపత్రులు, సామాజిక,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు,సిబ్బందిని నియమించి అవసరమైన మందులను అందుబాటులో ఉంచి అందిస్తున్న మెరుగైన వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అనువత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు,నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలను సందర్శించి వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు.ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత ఎంతో అవసరమని, విద్యార్థులు ఆహారం, త్రాగునీరు తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పరనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు పాఠ్యంశాలు బోధించి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావును పరామర్శించిన ఆత్రం సుగుణక్క, బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మావల, సూర్య మేజర్ న్యూస్ :** బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు సోదరుడు రాథోడ్ నర్సింగ్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డిలు ఆదిలాబాద్ పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి రాథోడ్ బాపూరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రాథోడ్ నర్సింగ్ నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ రాష్ట్ర కన్వీనర్ సునిల్ జాదవ్, కాంగ్రెస్ పార్టీ మావల మండల అధ్యక్షుడు ధర్మపురి చంద్ర శేఖర్, మార్లవాయి మాజీ సర్పంచ్ కనక ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రతో ఉనికిని చాటుకుంటున్న కాంగ్రెస్ : బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్

**జన్నారం, ఆగస్ట్ 04, సూర్య మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్ళదిస్తున్నారని, రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ పతనం అవుతుందనే ఆలోచనతో పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి పాదయాత్ర నిర్వహిస్తున్నారని బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ ఆరోపించారు. సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రితీష్ రాథోడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం పొంతన లేని మాటలు మాట్లాడి బీసీలకు ద్రోహం చేయడానికి కుట్ర పన్నుతున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర ఎందుకోసం చేస్తున్నారు అర్థం కావడం లేదని, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు గుండవరపు మధుసూదన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొంతం శంకరయ్య, బొంతల మల్లేష్, గోలి చందు గుప్తా, శ్రీరాముల గంగాధర్, అప్పల జలపతి, బెడద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.






# అమ్మపాలు.. అమృతం



- మొదలైన తల్లిపాల వారోత్సవాలు
- తాగిస్తే బిడ్డకు, తల్లికీ రక్ష - అంగన్వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు
- తల్లిపాల విశిష్టతపై ప్రచారం.

ప్రతి శిశువుకు ప్రకృతి అందించే అమూల్య సంపద తల్లి పాలు. బిడ్డకు తల్లి పాలు అమృతంతో సమానం. ప్రేమానురాగాలతో బిడ్డకు తల్లి పాలు పట్టిస్తే జీవితాంతం ఆరోగ్యంగా మనుగడ సాగిస్తారు. శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో, వజ్ర సమానమైన రోగ నిరోధక శక్తిని పొందాలంటే తల్లి పాలు పట్టించాల్సిందే. తల్లి పాలను పుట్టిన బిడ్డకు పడితే తల్లితో పాటు బిడ్డకు లాభాలున్నాయి. ఎన్నో రకాల వ్యాధుల నివారణకు దోహదం చేస్తుంది. ఇలాంటి విష యాలను తెలియజేస్తూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లి పాల ప్రాముఖ్యాన్ని చాటేందుకు ప్రతి సంవత్సరం ఆగష్టు మొదటి వారంలో తల్లి పాల వారోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తారు. కాగా ఆగస్టు 01 నుండే గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్,**
ప్రత్యేక కథనం :

తల్లిపాల వలన బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఎదగడంతో పాటు తల్లి ఆరోగ్యానికి కూడా ఎంతో దోహదం చేస్తుంది. తల్లి పాలపై సరైన అవగాహన లేకపోవడంతో 60 శాతం పిల్లలు రక్తహీనతకు గురవుతున్నారు. 56 శాతం శిశు మరణాలు సంభవిస్తున్నాయి. ఇంతటి విశిష్టత కలిగిన తల్లి పాలను బిడ్డ ఎంత వయస్సు వచ్చేవరకు ఇవ్వాలి? రోజుకు ఎన్ని సార్లు ఇవ్వాలి! తల్లి పాలు పుష్కలంగా రావాలంటే ఏం తినాలి. ముర్రుపాలు బిడ్డకు ఎప్పుడు పట్టాలి. ఇలా అనేక అంశాలపై అందరికీ అవగాహన ఉండకపోవచ్చు. ఆధునిక కాలంలో అమ్మలకు ఇలాంటి విషయాలపై అసలు అవగాహన ఉండకపోవచ్చు. ఇందు కోసం ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో గర్భిణులు, వాలింతలకు అవగాహన కలిగించేం దుకు ప్రత్యేక తరగతులు నిర్వ హించనున్నారు. గ్రామాల్లో వారం రోజుల పాటు ఆరోగ్య శాఖ సహ కారంతో తల్లి పాల వారోత్సవాలను చేపట్లనున్నారు. లక్షెట్టిపేట మండలంలో మొత్తం 50 అంగన్వాడి కేంద్రాలుండగా మున్సిపాలిటీ పరిధిలో 16, గ్రామీణ ప్రాంతాల్లో 34 అంగన్వాడి. కేంద్రాలున్నాయి. ఆయా కేంద్రాల్లో తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పిస్తున్నారు.

### తల్లిపాలు పుష్కలంగా రావాలంటే...

గర్భిణిగా ఉన్నప్పటి నుంచే పోషక విలువలు కలిగిన సంతులిత ఆహారం తీసుకోవాలి. పాలు, చేపలు, గుడ్లు, వెల్లుల్లిపాయ, పండ్లు, తాజా కూరగాయలు తగిన మోతాదులో తీసుకోవాలి. వైద్యుల సలహా మేరకు తగిన పౌష్టికాహారం తీసుకోవాలి.

### తల్లి ఆరోగ్యానికి రక్ష.

తల్లులు చనుబాలు ఇవ్వడం వలన కాన్పు తర్వాత రక్తస్రావ ప్రమాదం తగ్గడంతో పాటు త్వరగా కోలుకుంటారు. జీవితాంతం ఆరోగ్యంగా ఉంటారు. చనుబాలు ఇచ్చినందున ఊబకాయం వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. గర్భానికి పూర్వం ఉన్న బరువును పొందగలుగుతారు. బిడ్డకు పాలు పట్టించడం వల్ల రొమ్ము, గర్భసంచి, క్యాన్సర్లు దరిచేరవు. తల్లులకు మలి వయసులో వచ్చే ఎముకల బలహీనత నుంచి రక్షణ కలుగు తోంది. ముఖ్యంగా తల్లిబిడ్డల మధ్య బందాన్ని పెంపొందిస్తోంది. తల్లికి, బిడ్డకు జ్వరం వచ్చినా టీకాలు వేసినా కూడా పాలు పట్టించవచ్చు.

### ముర్రుపాలు తప్పనిసరి ఎందుకంటే..

బిడ్డ పుట్టిన మొదటి అరగంటలోపు తల్లులకు వచ్చే పాలను ముర్రుపాలు అంటారు. ఇవి ఖచ్చితంగా బిడ్డకు పట్టాల్సిందే. దీంతో రోగ నిరోధక శక్తి పెరగడమే కాకుండా శిశువుకు సమతుల్యమైన పోషక ఆహార పదార్థాలు అందుతాయి. ఇందులో మాంసకృత్తులతో పాటు విటమిన్-ఏ ఉంటుంది. ముర్రుపాలు వ్యాధులు రాకుండా శిశు వును కాపాడుతాయి. శిశువు పేగులను శుభ్రం చేసి మొదటి మల విసర్జనకు దోహదం చేస్తాయి. తల్లులు సహజంగా బిడ్డకు సరిపడా పాలు రావడంలేదని అనుకోవడం అపోహ. ఆరు నెలల వరకు తప్పనిసరిగా బిడ్డకు రోజూ 8 నుంచి 10 సార్లు పాలుపట్టాలి.

### బిడ్డకు ముర్రుపాలు పట్టడం వలన లాభాలు

తల్లి పాలు శిశువుకు సంపూర్ణమైన సంతులిత ఆహారాన్ని అందిస్తాయి. శిశువులకు అవసరమయ్యే విటమిన్లు,ప్రొటీన్లు తల్లి పాలలో పుష్కలంగా ఉంటాయి. రక్త హీనత నుంచి కాపాడుతాయి. తొలి నెలలో వివిధ రకాల అంటు వ్యాధుల నుంచి రక్షిస్తాయి. బిడ్డ మనోవికాసానికి తల్లి పాలో ఎంత గానో తోడ్పడతాయి. ఎలర్జీ, ఆస్తమా, డయాబెటిస్ తదితర వ్యాధులు రావు. బాల్యంలో, యవ్వనంలో ఊబకాయం వచ్చే ప్రమాదం తక్కువ.



### అమ్మపాల విశిష్టతపై అవగాహన.
### రేష్మ, సిడిపిఓ, లక్షెట్టిపేట.

ప్రతి ఏటా ఆగస్టు మొదటి వారంలో అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తాం. ఈ సందర్భంగా గర్భిణులు, తల్లులు, బాలింత లకు అమ్మపాల విశిష్టతపై అవగాహన కల్పిస్తున్నాం. తల్లిపాల విశిష్టతను తప్పకుండా తెలుసుకోవాలి. పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టడం వలన పిల్లల్లో రోగ నిరోధకశక్తి పెరుగుతుంది. తాగిస్తే తల్లి బిడ్డల ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. అమ్మపాల అవగాహన సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి.

## తేజాపూర్ అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు

**నేరడిగొండ ఆగస్టు 4 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని తేజాపూర్ అంగన్వాడి సెంటర్లో సోమవారం తల్లిపాల వారోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం రాణి మాట్లాడుతూ



బాలింతలు బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించాలని తెలియజేశారు. అలాగే పిల్లలకు ఆరు నెలల వరకు ఎటువంటి పాలు గాని బిస్కెట్లు గాని ఇవ్వకూడదని బాలింతలకు తెలిపారు. బాలింతలు పౌష్టికారం తీసుకోవాలని అన్నారు. అలాగే ఇంటి చుట్టూ ఆవరణలో పరిశుభ్రత ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని తెలియజేశారు. ఈ తల్లిపాల వారోత్సవాలలో యం ఎల్ హెచ్ పి వైష్ణవి అంగన్వాడి టీచర్లు. ఎన్.బీమా భాయ్, డి. జ్యోతి, ఆశా వర్కర్ భూలక్ష్మి, పిల్లలు బాలింతలు పాల్గొన్నారు.

## కన్నేపల్లి పంపు హౌస్ నుండి రైతులకు నీళ్ళు ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు నిరసన

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 04, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ ఆదేశానుసారం, డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో,మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధు సారథ్యంలో నిర్వహించిన చలో కన్నేపల్లి పంప్ హౌస్ కార్యక్రమంకు చెన్నూర్ నియోజకవర్గం నుండి సుమారు 50 మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.బీఆర్ఎస్ పార్టీ మీద కోపంతో, కెసిఆర్ మీద ద్వేషంతో కేసీఆర్ రైతులు బాగుండాలని ముందుచూపుతో యుద్ధ ప్రాతిపదికగా కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్‌లో ఒక పిల్లర్ కుంగి పోతే, ప్రాజెక్ట్ మొత్తం కొట్టుకుపోయింది అని దుష్టప్రచారం చేస్తూ కేసీఆర్‌ని బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేయాలని ఒకే ఒక లక్ష్యంతో రాష్ట్రంలో వందల రైతుల ఆత్మహత్యలకు కారణమైన సంగతి కూడ మర్చిపోయి సైకో లాగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం చాలా దురదృష్టకరం, బాధాకరం అని డాక్టర్ రాజ రమేష్



అన్నారు.లక్ష్మీ (కన్నేపల్లి) పంప్ హౌస్ నిండా నీళ్లు నిలువ ఉంటే పంప్ హౌస్ ఎందుకు ఆన్ చేయడం లేదని ఇటు ప్రభుత్వాన్ని అటు అధికారులని ప్రశ్నించారు. మెయిన్ గేట్ ముందు బైటాయించి నిరసన తెలిపారు.రాజకీయాలకు అతీతంగా రైతులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు పైన ఉందని, ఆది ప్రతి ఒక్క పార్టీ బాధ్యత అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ మీద,కెసిఆర్ మీద కోపం ఉంటే పార్టీ తో కొట్లాడాలి లేదా నాయకులతో కొట్లాడాలి కానీ రైతులకు అన్యాయం చేయడం ఎక్కడి సంప్రదాయం అని అన్నారు ఇంకా ఎంతమంది రైతులని బలి కొనాలని చూస్తున్నారు అని ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.పది రోజుల్లో కన్నెపల్లి పంప్ హౌస్ లోని పంపులను ఇప్పి రైతులకు నీళ్లు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు తీసుకోవాలని లేదంటే బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన రైతులతో కలిసి కన్నెపల్లి పంప్ హౌస్ కు వచ్చి ఖచ్చితంగా పంపులను ఇప్పి రైతులకు నీళ్ళు ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోగుల మల్లయ్య,గడ్డం రాజు,రామిడి లక్ష్మీకాంత్, చంద్ర కిరణ్, కురుమ దినేష్,దబ్బేటి సంతోష్, ఖలీమ్,మనీ,శివ,కల్వల సతీష్, దేవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నాకు
## సోనాల కాంగ్రెస్ నాయకులు

**నేరడిగొండ జూలై 4 సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ అధి నాయకత్వం పిలుపుమేరకు సోనాల మండలం నుంచి ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నకు కాంగ్రెస్ నాయకుల పిలుపుమేరకు




కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. బీసీలకు ప్రభుత్వం 42% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని ఉద్దేశంతో ఢిల్లీ గడ్డపై మహా ధర్నా నిర్వహించాలని అధినాయకత్వం పిలుపుమేరకు సోనాల మండల కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు .ఈ కార్యక్రమంలో సోనాల మండలం గాజుల పోతన్న సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు బత్తుల రమేష్ పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్ మాజీ సర్పంచ్ వినోద్ కసిరే పోతన్న అబూద్ జంగాల భోజన్న తదితరులు కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు.

## సింగరేణి లాభాల వాటను వెంటనే ప్రకటించాలి

**శ్రీరాంపూర్, ఆగస్టు 04, సూర్య మేజర్ న్యూస్:**

హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సోమవారం శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, ఏరియా బ్రాంచ్ సెక్రటరీ




పొనగంటి అశోక్ కుమార్ మాట్లాడుతూ, సింగరేణిలో గత సంవత్సరం వచ్చిన లాభాల వాటా ను వెంటనే లాభాలు ప్రకటించి కార్మికులకు ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం 40% వాటా కార్మికులకు చెల్లించాలని, సింగరేణికి 39,600 కోట్లు వరకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్ కో , జెన్ కో లు నుండి రావలసిన బాకాయిలను వెంటనే చెల్లించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ దుర్గం లక్ష్మణ్, ఫిట్ కార్యదర్శి లు వినయ్, లక్ష్మణ్, శశిధర్, చెవుల శ్రీనివాస్, సాయి, వెంకటస్వామి, ప్రదీప్, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## చింతగూడలో తల్లిపాల వారోత్సవాలు

**పెంబి, ఆగష్టు 04, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని చింతగూడ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ భూక్యా సునీత గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల గురించి అవగాహన కల్పించారు, పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఆరోగ్యమని అన్నరు, అనంతరం గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు, కార్యక్రమంలో ఏఎన్ఎం గౌతమి, సురేష్ రెడ్డి,రాజకుమార్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



## సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో
## ఈ నెల 7న స్పాట్ అడ్మిషన్స్

**మందమర్రి, ఆగష్టు 4, సూర్య మేజర్ న్యూస్**

సిసిసి నస్పూర్ సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను సింగరేణి కోటాలో మిగిలిన 66 సీట్లకు ఈ నెల 7 తారీఖున కౌన్సిలింగ్ నిర్వహించి తక్షణ ప్రవేశ అవకాశం కల్పిస్తున్నట్లు సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్-27, ఎలక్ట్రికల్ %ు% ఎలక్ట్రానిక్స్ -6, మెకానికల్-23. మైనింగ్-10 సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో సీట్లు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వ అదేశాను సారం కన్వీనర్ కోటాలో మిగిలి ఉన్న సీట్లకు గురువారం కౌన్సిలింగ్ నిర్వహించి తక్షణ ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి ఉన్న విద్యార్థులు సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. ఇతర కాలేజీలలో సీటు పొందిన విద్యార్థులు సీటు రద్దు చేసుకొని రావాలని, లేని పక్షంలో సీటు కేటాయించబడదని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ ఇతర వివరముల కొరకు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ ఎస్ సి పి డాట్ ఎస్ సి పాలిటెక్నిక్ డాట్ కాం ను సందర్శించగలరని, స్పాట్ అడ్మిషన్స్ కు పాలిసెట్ 2025లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులతో సీట్లను భర్తీ చేయబడునని తెలిపారు. ఏమైనా అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు కాలేజీ ఫోన్ నెంబర్లు 9010222161, 8332974597, 8790112515 గల నెంబర్లలలో ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు సంప్రదించాలని సింగరేణి కాలరీస్ **పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు.**

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

-టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి

**మంచిర్యాల టౌన్, ఆగష్టు 4,సూర్య మేజర్ న్యూస్:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి,కార్యదర్శి భూముల రామ్మోహన్ సోమవారం టీఎన్జీవో భవన్ మంచిర్యాలలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో డిమాండ్ చేశారు.టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5,6,7 లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన బిసి రిజర్వేషన్ ధర్నాకు మంచిర్యాల జిల్లా టీఎన్జీవో తరఫున పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు.మేమెంతో మాకు అంత వాటా అనే నినాదాన్ని నిజం చేయడం లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ లో తీర్మానం చేసి దాని అమలుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం హర్షనీయమన్నారు.వెంటనే రాష్ట్రపతి 42 శాతం బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ కు ఆమోదం తెలపాలన్నారు.ఢిల్లీ లో ధర్నాను విజయవంతం చేయడానికి టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ అధ్యక్షతన మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఒక బృందం ఢిల్లీ వెళుతుందని తెలిపారు.ఈ సమావేశంలో టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు, కోశాధికారి అనుముల సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్,రాంకుమార్,తిరుపతి, సంయుక్త కార్యదర్శి రవికిరణ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ ఉపాధ్యక్షులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




## నాణ్యతా ప్రమాణాలతో కూడిన భోజనం అందించాలి

**కౌటాల 4ఆగస్ట్ సూర్య మేజర్ న్యూస్**

మండలములోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల మొగడ్డగడ్ సోమవారం ఎం పి డి ఓ ప్రసాద్ తనిఖీ చేసారు. పాఠశాలలో పారిశుధ్యం,



నిత్యావసర సరుకులు, పండ్లు కూరగాయల నాణ్యత పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు. ప్రతి రోజూ నాణ్యతా ప్రమాణాలతో కూడిన రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని వార్డెన్ కు సూచించారు. సోలార్ వాటర్ హీటర్ పనిచేయకపోవడం వలన విద్యార్థులు చల్లని నీటితో స్నానము చేస్తున్నారని, ఉన్నతాధికారులకు తెలియజేసి సోలార్ హీటర్ బాగు చేయించే విధంగా చూడాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి ఎంపీఓ, హాస్టల్ వార్డెన్ ఆత్రం శ్యాం రావు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవికిరణ్, కార్యదర్శులు ప్రదీప్ గౌడ్, సాయికృష్ణ ఉన్నారు.



## చోరికి గురైన 70 సెల్ ఫోన్లను
## అప్పగించిన నిర్మల్ పోలీసులు

- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ ఆగష్టు 4, సూర్య మేజర్ న్యూస్**




నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆదేశనుసారంగా, నిర్మల్ పోలీసులు మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సి ఈ ఐ ఆర్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి నెల రోజుల్లో 70 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోగొట్టుకున్న, చోరి గురైన 70 మొబైల్ ఫోన్లు (సుమారుగా ఎనిమిది లక్షల నలభై వేల విలువ గల ఫోన్లను)స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. జిల్లా ఎస్పీ మొబైల్ వినియోగదారులను అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.సి ఈ ఐ ఆర్ వెబ్సైట్లో వినియోగదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో వారి వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1566 ఫోన్లు (సుమారుగా కోటి ఎనభై ఎనిమిది లక్షల రూపాయలు విలువ గల ఫోన్లను) రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సి ఈ ఐ ఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.